# మార్క్సిస్టు

## కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) త్రైమాసిక సైద్ధాంతిక పత్రిక

XXXVI, 1

జనవరి-మార్చి 2020

<ins>విషయ సూచిక</ins>

సంపాదకుని గమనిక

ప్రభాత్  పట్నాయక్

**ప్రపంచీకరణ -స్వేచ్ఛ సంక్షిప్తీకరణ**

అర్చనా ప్రసాద్

స్త్రీవాదం - వర్గ చైతన్యం :

ప్రారంభ సంవత్సరాల నుండి కమ్యూనిస్టు ఉద్యమాల ప్రతిబింబాలు

అల్వారో గార్సియా లినెరా

'సంక్షోభ క్షణాలలో, ప్రతి మితవాద ఉదారవాది  వెనుక,

ఒక ఫాసిస్ట్ ఉన్నాడు ': అల్వారో గార్సియా లినెరాతో

ఎలోడీ డెస్కాంప్స్, తారిక్ బౌఫియా లు జరిపిన ఒక సంభాషణ

,

# మార్క్సిస్టు

## కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) త్రైమాసిక సైద్ధాంతిక పత్రిక

XXXVI, 1

జనవరి-మార్చి 2020

సంపాదక వర్గం

సీతారాం ఏచూరి (ప్రధాన సంపాదకుడు)

ప్రకాష్ కరత్

బి.వి. రాఘువులు

అశోక్ ధావ్లె

సహాయకులు

ప్రభాత్ పట్నాయక్ ఎమెరిటస్ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ ఎకనామిక్ స్టడీస్ అండ్ ప్లానింగ్, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ

అర్చన ప్రసాద్ న్యూ ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీలోని సెంటర్ ఫర్ ఇన్‌ఫార్మల్ సెక్టార్ అండ్ లేబర్ స్టడీస్‌లో ప్రొఫెసర్.

చందా దారుగా చేరడం కోసం మరియు ఇతర వివరాల కోసం, మేనేజర్, మార్క్సిస్ట్, ఎ.కె. గోపాలన్ భవన్, 27-29 భాయ్ వీర్ సింగ్ మార్గ్, న్యూఢిల్లీ 110001 సంప్రదించండి

ఫోన్: (91-11) 2334 8725. Email: pdpbln@gmail.com

ప్రచురణ కర్త: సీతారాం ఏచూరి

ముద్రణ: ప్రోగ్రెసివ్ ప్రింటర్స్, A 21, జిల్మిల్ ఇండస్ట్రియల్ ఏరియా, షాహదారా, ఢిల్లీ 110095, మరియు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తరపున అతనిచే ప్రచురించబడింది A.K.గోపాలన్ భవన్, 27-29 భాయ్ వీర్ సింగ్ మార్గ్, న్యూఢిల్లీ 110001

భారత కమ్యూనిస్టు పార్టీ

# 1930 నాటి ముసాయిదా కార్యాచరణ వేదిక / ప్రణాళిక

మొదటి భాగం

## భారత విప్లవ ప్రధాన కర్తవ్యాలు

బ్రిటీష్ సామ్రాజ్యవాద కాడి కింద, దోపిడీకి గురైన భారత ప్రజలు మూలుగుతున్నారు. తమ రాజకీయ, ఆర్థిక ఆధిపత్యం ఆధారంగా భారత దేశపు దుర్భరమైన జాతీయాదాయం నుండి ఏటా కోట్లాది రూపాయలను పిండుకుంటూ, రక్త దాహంతో ఉన్న సామ్రాజ్యవాదులు కరువు, నిస్సహాయ పేదరికం, భరించలేని బానిసత్వం అనుభవిస్తున్న శ్రమజీవులైన ప్రజానీకాన్ని సామూహికంగా కనుమరుగయ్యే స్థితికి నెట్టారు.

రాజ్యాధికారం మొత్తం తన చేతుల్లో ఉంచుకున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదం పరిశ్రమలు, రైల్వేలు, సముద్ర, నదుల రవాణా, బ్యాంకులు, రుణ వ్యవస్థల ప్రధాన శాఖలనూ , భూభాగాన్నీ , అడవులనూ, నీటిపారుదల వ్యవస్థ ప్రధాన శాఖలను నియంత్రిస్తూ, మన పట్టణ, గ్రామీణ ప్రాంతాల లోని వెనుకబడిన, తిరోగమన శక్తులపై ఆధారపడి, వాటికి మద్దతిస్తూ, మన దేశ ఆర్థికాభివృద్ధిని అన్ని విధాలుగా అడ్డుకున్నది, ఇప్పటికీ అడ్డుకుంటున్నది .

బ్రిటిష్ సామ్రాజ్యవాద ఆధిపత్యమే మన ప్రజల వెనుకబాటుతనానికి, పేదరికానికి, అంతులేని బాధలకు మూలాధారం. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల రాజకీయ ఆర్థిక ఆధిపత్యాన్ని కనికరం లేకుండా, హింసాత్మకంగా నాశనం చేయడం ద్వారా మాత్రమే భారతదేశంలోని శ్రామిక ప్రజానీకం తమ స్వాతంత్ర్యాన్ని సాధించడంలో, వారి తదుపరి అభివృద్ధికి, సమాజ పునర్నిర్మాణానికి కార్మికుల, రైతుల ప్రయోజనాల కోసం, సోషలిజం వైపు మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో అవసరమైన పరిస్థితులను సృష్టించడంలో విజయం సాధిస్తారు.

భారతీయ ప్రజలను బానిసత్వంలోకి నెట్టడంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదం జాతీయ బూర్జువా సహాయంతో స్థానిక సంస్థానాధీశులపైనా, భూస్వాములపైనా, వడ్డీ వ్యాపారులపైనా, వ్యాపారులపైనా

ఆధారపడుతుంది. భూస్వాములు, స్థానిక రాకుమారులు మరియు వడ్డీ వ్యాపారుల భూ యాజమాన్య వ్యవస్థలోని, భారతదేశ భూ వ్యవస్థలోని (తత్ఫలితంగా భారతదేశం యొక్క అన్ని సామాజిక, రాజకీయ వ్యవస్థలలోని) (సెర్ఫ్డమ్) అర్ధ బానిస  అవశేషాలు బ్రిటిష్ ఆధిపత్యానికి ప్రధాన రక్షణగా ఉన్నాయి.

భారతీయ ప్రజల బానిసత్వాన్ని అంతం చేయడానికి, కార్మికవర్గాన్ని, రైతులను అణచివేస్తున్న పేదరికం నుండి విముక్తి పొందాలంటే, దేశానికి స్వాతంత్ర్యం సాధించడం, మధ్య యుగాల నుండి మనుగడలో ఉన్న భూస్వామ్య వ్యవస్థను ధ్వంసం చేసే, మధ్యయుగ చెత్త నుండి మొత్తం భూమిని శుభ్రపరిచే, వ్యవసాయ విప్లవ పతాకాన్ని ఎగురవేయడం చాలా అవసరం. భారతదేశ విప్లవాత్మక విముక్తికి బ్రిటిష్ పెట్టుబడిదారీ విధానానికీ,భూస్వామ్యానికీ వ్యతిరేకంగా వ్యవసాయ విప్లవం ఆధారం కావాలి.

భూస్వామ్య, వడ్డీ వ్యాపార వ్యవస్థతో ముడిపడి ఉండి, శ్రమిస్తున్న ప్రజానీకం విప్లవాత్మక తిరుగుబాటు గురించి భయపడి, పెట్టుబడిదారీ వర్గం చాలా కాలం క్రితమే దేశ స్వాతంత్ర్యం కోసం, వ్యవసాయ సమస్య యొక్క సమూల పరిష్కారం కోసం చేసే పోరాటానికి ద్రోహం చేసింది. దాని ప్రస్తుత 'వ్యతిరేకత' కేవలం బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో కలిసి చేసే యుక్తులను సూచిస్తుంది, ఇది శ్రమించేవారిని మోసం చేయడానికి, అదే సమయంలో బ్రిటిష్ దోపిడీ దొంగలతో సాధ్యమైనంత మెరుగైన రాజీ షరతులను పొందేందుకు ఉద్దేశించినది. బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో స్థిరమైన రాజీ విధానం అనుసరిస్తున్న ప్రస్తుత సమయంలో,  భారత పెట్టుబడిదారీ వర్గం, దాని రాజకీయ సంస్థ జాతీయ కాంగ్రెస్ ప్రజల ఫణంగా పెట్టి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి అందించిన సహాయం రూపుదిద్దుకుంటున్నది, ఇది విస్తృత ప్రజానీక, ప్రత్యేకించి కార్మికవర్గ, విప్లవాత్మక పోరాటాన్ని అస్తవ్యస్తం చేసే , స్థానిక సంస్థానాలతో సహా సామ్రాజ్యవాద వ్యవస్థనూ, భూస్వామ్య వ్యవస్థనూ, పటిష్టమైన దోపిడీనీ, పరిరక్షణ చేసే రూపాన్ని తీసుకుంటుంది. ఏమిటంటే, మన ప్రజలు ఇప్పటికీ జాతీయ కాంగ్రెస్ గురించి భ్రమలు కలిగి ఉన్నారు, అది శ్రమిస్తున్న ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పెట్టుబడిదారుల వర్గ సంస్థ అని గ్రహించలేదు, ఇదే నేడు మన దేశ విప్లవ విజయానికి ఎదురవుతున్న అతిపెద్ద ముప్పు.

గాంధీవాద విధానంపైన ఆధారపడి రూపొందిన  కాంగ్రెస్ కార్యక్రమం, ప్రేమ, సౌమ్యత, నిరాడంబరత మరియు కష్టపడి పనిచేయడం, రైతుల భారాన్ని తగ్గించడం, జాతీయ ఐక్యత, ఆధ్యాత్మికత యొక్క ప్రత్యేక చారిత్రక లక్ష్యం మొదలైన వాటిని గురించి అస్పష్టమైన పదబంధాలను ఉపయోగిస్తుంది. కానీ ఈ (అంగీ) పైపూత క్రింద అది భారతీయ పెట్టుబడిదారుల ప్రయోజనాలను, సమాజాన్ని ధనికులుగా, పేదలుగా విభజించడం యొక్క అనివార్యతనూ, వివేకం, శాశ్వతమైన సామాజిక అసమానతలనూ, దోపిడీని ప్రబోధిస్తుంది, సమర్థిస్తుంది. అంటే, ప్రపంచ సామ్రాజ్యవాదంతో పొత్తు పెట్టుకుని శ్రామిక ప్రజల (ఎముకలు చెమటపై) శ్రమ దోపిడీ పైన ఆధారపడిన  భారతదేశ పెట్టుబడిదారీ అభివృద్ధి ప్రయోజనాలను ప్రబోధిస్తుంది. జాతీయ కాంగ్రెస్ 1919-21లో శ్రమజీవుల పోరాటాన్ని మోసం చేసి అస్తవ్యస్తం చేసింది. జాతీయ కాంగ్రెస్ వస్త్ర కార్మికుల సమ్మె సమయంలో కార్మికులకు వ్యతిరేకంగా తయారీదారులకు మద్దతు ఇచ్చింది, వాస్తవానికి కార్మిక వ్యతిరేక చట్టాన్ని ఆమోదించడంలో సహాయం చేసింది. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా రైల్వే సిబ్బంది  చేసిన పోరాటానికి మద్దతు ఇవ్వడానికి నేషనల్ కాంగ్రెస్ నిరాకరించింది, వారు లార్డ్ ఇర్విన్, మెక్‌డొనాల్డ్‌లను మధ్యవర్తిత్వం చేయమని కోరాలని సూచించింది. వడ్డీ వ్యాపారులు, పెద్ద భూస్వాములు, స్థానిక సంస్థానాధిపతులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రైతాంగాన్ని జాతీయ కాంగ్రెస్ వ్యతిరేకించింది.

ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ మరియు ఇలాంటి అసోసియేషన్ల యొక్క మితవాద కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించే గాంధీ 11 పాయింట్లకు మద్దతుగా నేషనల్ కాంగ్రెస్ ఢిల్లీ మేనిఫెస్టోను విడుదల చేసింది బ్రిటీష్ ప్రభుత్వంతో ఒక అవగాహనకు రావడానికి తెర వెనుక ప్రయత్నాలు  మొదలైనవి చేస్తున్న జైలులో ఉన్న ఉదారవాదులతో ఇది చర్చలు నిర్వహించింది. బ్రిటీష్ సామ్రాజ్యవాద రాజ్యాంగం, చట్టాల చట్రంలో ప్రజల పోరాటాన్ని నిరోధించడానికి జాతీయ కాంగ్రెస్, ముఖ్యంగా దాని 'వామపక్ష' విభాగం తమ శక్తి మేరకు చేయగలిగినవన్నీ  చేసింది, చేస్తోంది.

దీనికి సంబంధించి, భారతీయ ప్రజలను విముక్తి చేయడం, జాతీయ బానిసత్వాన్ని నిర్మూలించడం, దేశ అభివృద్ధిని అడ్డుకునే అన్ని సంకెళ్లను తుడిచి పెట్టే, భూమిని జప్తు చేయడం వంటి విప్లవాత్మక స్వభావం గలక్క సుదూర ప్రజాస్వామిక పునర్నిర్మాణం చేపట్టే చారిత్రక కర్తవ్యాన్ని కార్మికవర్గ నాయకత్వం మాత్రమే నెరవేర్చగలదని, ప్రపంచ చరిత్ర , భారతదేశంలోని వర్గ పోరాట

పాఠాలు రుజువు చేస్తున్నాయి. ఈ పారిశ్రామిక ప్రక్రియ ద్వారానూ, వర్గపోరాటం ద్వారానూ వ్యవస్థీకృతమైన భారతదేశ శ్రామిక వర్గం, దాని అగ్రగామి దళమైన కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో, బ్రిటీష్ ఆధిపత్యానికి, భూస్వామ్యానికి వ్యతిరేకంగా చేసే పోరాటం కోసం చెల్లాచెదురుగా ఉన్న రైతులను, పట్టణ పేదలను సంఘటితం చేయడం అనే తన చారిత్రక కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది.

అయితే కార్మికవర్గాన్ని, రైతాంగాన్ని, పట్టణ పేదలను జాతీయ సంస్కరణవాదం నుండి విముక్తి చేయడానికి, సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక విప్లవం వైపు తమ విప్లవ పోరాటాలను నడిపించడానికి, శ్రామికుల సమూహాన్ని సంఘటితం చేయడానికి, కార్మికవర్గాన్ని ఒక ప్రత్యేక వర్గ శక్తిగా సమీకరించడానికి, దాని ప్రత్యేక వర్గ ప్రయోజనాల గురించి స్పృహతో కార్మికవర్గ, రైతాంగ, శ్రామికవర్గ,విప్లవాత్మక కూటమిని తీసుకురావడానికి జాతీయ విముక్తి ఉద్యమం నాయకత్వం కోసం పోరాడుతోంది. ఈ ప్రయోజనాల సాధన కోసం, కార్మికవర్గానికి దాని స్వంత కార్మికవర్గ కమ్యూనిస్టు పార్టీ అవసరం.

భారత కమ్యూనిస్టు పార్టీ కార్మిక వర్గానికి చెందిన పార్టీ, దీని అంతిమ లక్ష్యం సోషలిజం, అంతిమంగా సంపూర్ణ కమ్యూనిజం సాధించడం. భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం జాతీయ విప్లవ పార్టీలు మినహా, పెట్టుబడిదారీ వర్గం మరియు పెటీ బూర్జువా వర్గాలకు చెందిన ఇతర పార్టీల, సమూహాల కార్యక్రమాలకు, ఆలోచనలకు సూత్రప్రాయంగా పూర్తిగా భిన్నమైనది. ఈ తరువాతి వారు భారతదేశంలో పెట్టుబడిదారీ విధానం అభివృద్ధికి కృషి చేస్తుంటే, కమ్యూనిస్టు పార్టీ (సిపి) సోషలిస్టు అభివృద్ధి మార్గం కోసం స్థిరంగా, దృఢంగా పోరాడుతోంది. జాతీయ విప్లవ సమూహాలు బూర్జువా వర్గ పాలన, బూర్జువా వర్గ ప్రభుత్వం కోసం పోరాడుతుండగా, భారతదేశంలోని కార్మికుల, రైతుల సోవియట్ ప్రభుత్వం, కార్మికవర్గం మరియు రైతుల ప్రజాస్వామిక నియంతృత్వం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపి) పోరాడుతోంది.

సాధారణంగా కార్మికులు, రైతులు, కార్మికుల ప్రయోజనాలను కాపాడగల ఏకైక ప్రభుత్వ రూపం సోవియట్‌లు. కార్మిక ప్రజల విప్లవాత్మక తిరుగుబాటు సమయంలో బ్రిటిష్ ఆధిపత్యాన్ని కూలదోయడానికి, భూమిని జప్తు చేయడం, ప్రజల యొక్క ముఖ్యమైన అవసరాలను తీర్చడం కోసం తిరుగుబాటు సంస్థలుగా ఏర్పాటు చేయబడిన, ఫ్యాక్టరీలు, పనులు, గ్రామాలు మొదలైనవాటిలో

నేరుగా ఎన్నుకోబడిన సోవియట్‌లు, ఏకైక నిజమైన అధికార పీఠాలుగా ఉంటాయి. సోవియట్ ప్రభుత్వం మాత్రమే జాతీయ మైనారిటీలకు వారి స్వయం నిర్ణయాధికారం, విభజనతో సహా పూర్తి భరోసా ఇవ్వగలదు, అదే సమయంలో భారత విప్లవానికి శత్రువులపై ఉమ్మడి విప్లవాత్మక పోరాటంలో నిమగ్నమై ఉన్న వివిధ జాతులకు చెందిన కార్మికుల శ్రేణులలో గరిష్ట ఐక్యతను సాధించగలదు. ప్రపంచ సామ్రాజ్యవాదం, భారతీయ దోపిడీదారుల దాడులకు వ్యతిరేకంగా భారత విప్లవం సాధించిన స్వేచ్ఛ, విజయాలను రక్షించే ఉద్దేశ్యంతో సోవియట్ ప్రభుత్వం మాత్రమే ప్రపంచ శ్రామికవర్గంతో మైత్రిని అమలు చేయగలదు. అటువంటి ప్రభుత్వం మాత్రమే అంతర్జాతీయ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచ విప్లవ అంతిమ విజయం కోసం ఇతర సోవియట్ రాజ్యాలన్నిటితో పొత్తు పెట్టుకోగలదు.

దృఢంగా, ధైర్యంగా, ఎన్ని త్యాగాలైనా చేసి కమ్యూనిస్టు పార్టీ జాతీయ సంస్కరణవాదుల విచ్ఛిన్న, ద్రోహపూరిత చర్యలను అన్నిటినీ ఓడించి, కార్మికులను, రైతులను సంఘటితం చేసి సామ్రాజ్యవాదంపై విజయపథంలో నడిపించి సోషలిజం వైపు ముందుకు సాగుతుంది.

ఈ దిగువ వాటిని తన మార్గదర్శక సూత్రాలుగా స్వీకరించి, భారత కమ్యూనిస్టు పార్టీ, భారత విప్లవ ప్రస్తుత దశలో క్రింది ప్రధాన లక్ష్యాలను ముందుకు తీసుకువెళుతుంది:

1. బ్రిటిష్ పాలనను హింసాత్మకంగా పడగొట్టడం ద్వారా భారతదేశానికి పూర్తి స్వాతంత్ర్యం. అన్ని రుణాల రద్దు. బ్రిటీష్ ఫ్యాక్టరీలు, బ్యాంకులు, రైల్వేలు, సముద్ర మరియు నదీ రవాణా మరియు తోటలు అన్నిటినీ జప్తు చేయడం, జాతీయం చేయడం .

2. సోవియట్ ప్రభుత్వ స్థాపన. విభజనతో సహా జాతీయ మైనారిటీల స్వయం నిర్ణయాధికార సాక్షాత్కారం. స్థానిక సంస్థానాల రద్దు. భారతీయ ఫెడరల్ కార్మిక కర్షక సోవియట్ రిపబ్లిక్ సమాఖ్య ఏర్పాటు.

3. భూస్వాముల, పాలక సంస్థానాధిపతుల, చర్చిల, బ్రిటిష్ ప్రభుత్వ అధికారుల, వడ్డీ వ్యాపారుల భూములు, అడవులు, ఇతర ఆస్తులన్నింటినీ నష్టపరిహారం లేకుండా జప్తు చేయడం, శ్రమిస్తున్న రైతాంగానికి ఉపయోగం కోసం అప్పగించడం. బానిస ఒప్పందాలనూ, వడ్డీ వ్యాపారులకు, బ్యాంకులకు రైతుల రుణాలన్నిటినీ రద్దు చేయడం.

4. 8 గంటల పనిదినం, కార్మిక పరిస్థితులలో సమూలమైన మెరుగుదల. నిరుద్యోగులకు భ్రుతి పెంపు, రాజ్య నిర్వహణ.

భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ప్రధాన డిమాండ్ల కోసం పోరాడుతుంది, ఇది ప్రజల ప్రయోజనాలను వ్యక్తపరుస్తుంది, వీటిని సాధించడం ద్వారా భారత సమాజంలో సోషలిస్టు రాజ్యాన్ని నిర్మించే దిశలో మరింత అభివృద్ధి చెందడానికి పరిస్థితులను సృష్టిస్తుంది. అదే సమయంలో, సామూహిక విప్లవ పోరాటాన్ని, శ్రమజీవుల విప్లవాత్మక విద్యను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, భారత కమ్యూనిస్టు పార్టీ పాక్షిక డిమాండ్లను ముందుకు తెస్తుంది,వీటి కోసం జరిగే పోరాటం వారి విముక్తి కోసం తిరుగుబాటుకు ప్రజలను విప్లవాత్మకంగా సమీకరించడానికి దోహదపడుతుంది.

-మొదటి భాగం సమాప్తం-

## రెండో భాగం

## విప్లవోద్యమ పాక్షిక డిమాండ్ల కోసం పోరాటం

స్వాతంత్ర్య సాధనకు చారిత్రకంగా పరీక్షించబడిన ఏకైక సాధనం, వ్యవసాయ విప్లవాన్ని చేపట్టడం, ప్రజాస్వామ్య పునర్నిర్మాణాన్ని సాధించడం అనేది విస్తృత ప్రజానీకం యొక్క విప్లవాత్మక పోరాట మార్గం అని అది బ్రిటిష్ దోపిడీదారులకూ, మన దేశంలోని వారి మిత్రులందరికీ వ్యతిరేకంగా ఒక సాధారణ జాతీయ సాయుధ తిరుగుబాటుగా అభివృద్ధి చెందుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ భావిస్తున్నది.

గాంధీ, నెహ్రూ , ఇతర జాతీయ కాంగ్రెస్ నాయకుల అహింస ప్రచారం, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా శ్రమిస్తున్న ప్రజల సాధారణ జాతీయ సాయుధ తిరుగుబాటును నిరోధించడానికి ఉద్దేశించబడింది. తన ఆత్మకథలో, గాంధీ ఆఫ్రికాలో జులు రైతుల తిరుగుబాటును సాయుధంగా అణిచివేయడంలో పాల్గొన్నాను అనీ, వలసరాజ్యాల ప్రజలను దోపిడీ చేసే హక్కు కోసం జర్మన్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో బ్రిటిష్ దోపిడీదారులకు సహాయం చేశానని గాంధీ తన స్వంత ఒప్పుకోలు ద్వారా ఒప్పుకున్నాడు. గాంధీ భారతీయ రైతులను బ్రిటిష్ సైన్యంలోకి చేర్చాడు, బ్రిటిష్ దోపిడీదారుల ప్రయోజనాల కోసం వందల వేల మంది భారతీయ కార్మికులను, రైతులను మరణాలకు తోడ్పడ్డాడు. ఈ రోజున, వాయువ్య సరిహద్దు ప్రాంతంలోనూ, దేశవ్యాప్తంగా ఉన్న భారతీయ ప్రజలపై బ్రిటిష్ దోపిడీదారులు బహిరంగ యుద్ధం చేస్తున్న సమయంలోనే భారతదేశంలోని రైతులకు, కార్మికులకు తమ దోపిడీదారుల పైన తిరుగుబాటు చేసే హక్కు లేదని, తిరుగుబాటు చేయకూడదని గాంధీ వారికి చెబుతున్నాడు.

జాతీయ కాంగ్రెస్ వారి దోబూచలాట శ్రమించే ప్రజానీకానికి అర్థం అవుతుంది. భారతదేశంలోని కార్మికులు, రైతులు, అందరూ భూస్వామ్య, సామ్రాజ్యవాద దోపిడీ వ్యవస్థను బద్దలుగొట్టే హక్కును, బ్రిటిష్ పాలనను హింసాత్మకంగా పడగొట్టే హక్కును వదులుకోరు.

భారతదేశ విముక్తి ఉగ్రవాద ఉద్యమం ద్వారా సాధించబడదు. మన దేశంలోని తీవ్రవాద ఉద్యమ మద్దతుదారులు విస్తృత ప్రజానీక పోరాటాన్ని గమనించరు, విశ్వసించరు, బ్రిటిష్ ఆధిపత్యాన్ని

పడగొట్టడానికీ, వ్యవసాయ విప్లవానికీ, కార్మికవర్గ పోరాటానికీ మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోలేరు. బ్రిటీష్ సామ్రాజ్యవాదంపై విజయం సాధించడానికి వారు ఒంటరిగా, సాహసోపేతమైన తీవ్రవాద చర్యల ద్వారా ప్రయత్నిస్తారు.

భారత జాతీయ విముక్తి కోసం తీవ్రవాదులు చేస్తున్న త్యాగాన్ని, వారి అంకితభావాన్ని గుర్తిస్తూనే, విజయానికి మార్గం వ్యక్తిగత ఉగ్రవాద పద్ధతి కాదనీ, విశాల ప్రజానీకం చేసే పోరాటం, సాయుధ తిరుగుబాటు మాత్రమే సరైన పద్ధతి అనీ, కార్మికవర్గం, రైతులు, పట్టణాల్లోని పేదలు, భారత సైనికులు, కమ్యూనిస్టు పతాకం కింద, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉన్నారని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకటిస్తున్నది.

భారత విప్లవ విజయానికి అత్యంత హానికరమైన, ప్రమాదకరమైన అడ్డంకి జవహర్‌లాల్ నెహ్రూ, బోస్ మరియు ఇతరుల నేతృత్వంలోని జాతీయ కాంగ్రెస్‌లోని 'వామపక్ష' శక్తులు చేపట్టిన ఆందోళన. విప్లవ పదజాలం ముసుగులో, వారు ప్రజల విప్లవ పోరాటాన్ని గందరగోళపరిచే, అస్తవ్యస్తం చేసే బూర్జువా విధానాన్ని కొనసాగిస్తారు, బ్రిటిష్ సామ్రాజ్యవాదంతో కాంగ్రెస్‌కు అవగాహనకు రావడానికి సహాయం చేస్తారు. ముఖ్యంగా కార్మిక ఉద్యమంలో జాతీయ సంస్కరణవాదులు పోషించినది వెనుకబడిన, [sic] హానికరమైన పాత్ర, దీనిలో వారు వర్గ పోరాట పద్ధతికి ప్రత్యామ్నాయంగా వర్గ సహకార పద్ధతిని చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తారు, భారతీయ, బ్రిటిష్ దోపిడీదారుల ఆదర్శాల, సంస్థల ప్రభావం కిందకు కార్మికులను తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తారు. కిషోర్‌గంజ్‌లో రైతుల తిరుగుబాట్లను అణిచివేసేందుకు సైన్యాన్ని పంపాలని బెంగాల్‌లోని బ్రిటిష్ గవర్నర్‌జనరల్‌కు 'వామపక్ష' కాంగ్రెస్ నాయకులు చేసిన విజ్ఞప్తితో రైతాంగం విషయంలో జాతీయ కాంగ్రెస్ పోషించిన ద్రోహపూరిత పాత్ర మరోసారి రుజువైంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌పై జనాలు భ్రమలను కోల్పోతున్నారని గ్రహించిన కొందరు 'వామపక్ష' జాతీయ సంస్కరణవాదులు (రాయ్ మరియు ఇతరుల మద్దతుదారులు) జాతీయ కాంగ్రెస్‌ను లోపల నుండి 'గెలవాలనే' సలహాను తెలివిగా ముందుకు తెచ్చారు. నామమాత్రంగా కాంగ్రెస్‌ను విప్లవకరంగా మార్చ డమే వారి లక్ష్యం. నిజానికి అది పాత నాయకులకంటే ఏమాత్రం మెరుగైన వారు కానీ కొత్త నమ్మక ద్రోహ నాయకులతో భర్తీ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రతిష్టను పునరుద్ధరించడమే.

కార్మికులను మరోసారి మోసగించడం కోసం మళ్లీ కొత్త పార్టీ లేదా మాజీ లీగ్ ఫర్ ఇండిపెండెన్సు వంటి సంస్థను స్థాపించడానికి పూనుకునే ('లెఫ్ట్' ) వామపక్ష కాంగ్రెస్ నాయకులను ప్రజల ముందు నగ్నంగా నిలబెట్టడం మన పార్టీ ప్రాథమిక కర్తవ్యం. మనం ఈ రెండో రకం వారినుండి కార్మికులు, రైతుల వేరుచేసి, అనంతరం వారిని కమ్యూనిస్ట్ పార్టీ, భారతదేశంలోని సామ్రాజ్యవాద వ్యతిరేక వ్యవసాయ విప్లవ పతాకం క్రింద సమీకరించాలి అంటే, 'వామపక్ష' జాతీయ సంస్కరణ వాదులపై కనికరం లేని యుద్ధం తప్పనిసరి.

సామ్రాజ్యవాదులకు, భూస్వాములకు, వడ్డీ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా కార్మికులందరూ ఐక్యంగా సంఘటనను ఏర్పాటు చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది. వివిధ జాతీయతలు, మత విశ్వాసాలు గల శ్రమజీవులను ఒకరిపై మరొకరికి పోటీ పెట్టి, వారి మధ్య విభేదాలు రెచ్చగొట్టే బ్రిటీష్ సామ్రాజ్యవాద ప్రభుత్వం ,తిరోగమన స్వదేశీ దోపిడీదారుల మోసపూరిత రెచ్చగొట్టే విధానాలకు మోసపోవద్దని ముస్లిం, హిందూ కార్మికులకు, రైతులకు భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది. అణగారిన ప్రజల ఐక్య విప్లవ ఫ్రంట్‌ను విజయవంతంగా అస్తవ్యస్తం చేయడాన్ని, చీల్చడాన్ని అనుమతించవద్దని (పర్యాయాలతో) అంటరానివారితో సహా, తమ స్వంత, బ్రిటీష్ దోపిడీదారుల చేతుల్లో సమానంగా బాధపడే కార్మికులందరికీ భారత కమ్యూనిస్టు పిలుపునిస్తోంది.

విస్తృత ప్రజానీక నాయకత్వాన్ని సాధించుకోవడానికి చేస్తున్న పోరాటంలో, కార్మికవర్గ నినాదాల చుట్టూ ప్రజానీకాన్ని సంఘటితం చేయడం, సమీకరించడం కోసం అవకాశం ఉన్న చట్టపరమైన, (సెమీ-లీగల్) పాక్షికంగా చట్టపరమైన అన్ని అవకాశాలను దృఢంగా ఉపయోగించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన మద్దతుదారులకు పిలుపునిస్తోంది. వారు జాతీయ కాంగ్రెస్ పోషించిన ద్రోహపూరిత పాత్రను ప్రతి సందర్భంలోనూ బహిర్గతం చేయాలి. జాతీయ సంస్కరణవాదం ద్వారా స్థాపించబడిన రాజీపడిన బూర్జువా ఐక్య సంఘటనకు వ్యతిరేకంగా, వారు ఖచ్చితమైన కార్మికవర్గ విప్లవాత్మక డిమాండ్లు, కార్యకలాపాల ఆధారంగా దిగువ నుండి శ్రమజీవుల ఐక్య సంఘటనను (క్రింది) దిగువ నుండి సృష్టించాలి.

కాంగ్రెస్ నాయకుల దోపిడీ, నమ్మకద్రోహ విధానాన్ని శ్రమజీవులకు వివరించే ఆచరణాత్మక సాధనాల్లో ఒకటిగా, కార్మిక సంఘాలు, మునిసిపల్ కౌన్సిళ్ళు (కలకత్తా, బొంబాయి మొదలైన) ఇంకా ఇలాంటి సంస్థల లోని తమ కార్యకలాపాలను ఉపయోగించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన మద్దతుదారులకు సిఫార్సు చేస్తోంది.

ముఖ్యంగా పెద్ద ఎత్తున భూస్వామ్య ఎస్టేటులు ఉన్న జిల్లాల్లో అధిక పన్నులు, లెవీలు, కౌళ్లు, అప్పులు చెల్లించడానికి రైతుల పెద్దఎత్తున నిరాకరణ, రాజకీయ, ఆర్థిక డిమాండ్ల కోసం కార్మికవర్గ భారీ విప్లవాత్మక కార్యకలాపాలను, పోరాటాన్ని అభివృద్ధి చేయాలని, తద్వారా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విప్లవ పోరాటానికి శ్రమజీవుల సమూహాన్ని సమీకరించాలని, సిద్ధం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన మద్దతుదారులకు, సంస్థలకు పిలుపునిస్తోంది. కార్మిక వర్గ మార్గదర్శకత్వంలో స్వాతంత్ర్యం కోసం, భూమి కోసం, కార్మిక-కర్షక ప్రభుత్వం కోసం ప్రజానీకం యొక్క విప్లవాత్మక పోరాటాన్ని నిర్వహించడంలో ఒక దృఢమైన ముందడుగుగా, విడివిడిగా కార్మికుల హక్కుల కోసం జరిపే సమ్మెలను సాధారణ రాజకీయ సమ్మెగా మార్చడంలో సహకరించాలని వర్గ చైతన్యం కలిగిన కార్మికులకు, విప్లవకారులందరికీ భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది.

## A. సాధారణ డిమాండ్లు (కోర్కెలు)

ప్రజా విప్లవ పోరాటాన్ని, ప్రజల రాజకీయ శిక్షణను అభివృద్ధి చేయడానికి, భారత కమ్యూనిస్టు పార్టీ ఈ క్రింది డిమాండ్లను ముందుకు తెచ్చి పోరాడుతుంది:

1. బ్రిటీష్ దళాలను బహిష్కరించడం, పోలీసులను, శ్రమించే సాధారణ శ్రమజీవులను సాయుధం చేయడం రద్దు చేయాలి;

2. వ్యక్తిగత మరియు సామూహిక హింసకు పాల్పడిన వారితో సహా రాజకీయ ఖైదీలందరికీ తక్షణ విముక్తి;

3. వాక్స్వాతంత్ర్యానికి, మనస్సాక్షికి, పత్రికలకు, సమావేశాలకు , సమ్మెలకు, కార్మికుల కోసం అసోసియేషన్ల ఏర్పాటుచేసేకవ్వడానికి అపరిమితమైన స్వేచ్ఛ, అన్ని ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు (వాణిజ్య వివాదాల చట్టం, పికెటింగ్ నిషేధం, విప్లవ కార్మికుల బహిష్కరణకు సంబంధించిన నిబంధనలు, పత్రికా చట్టం , మొదలైనవి);

4. ర్యాంక్, కుల, జాతి, మతపరమైన ప్రత్యేక హక్కులను రద్దు చేయడం, లింగ, మత, జాతి భేదం లేకుండా పౌరులందరికీ పూర్తి సమానత్వం;

5. రాజ్యం నుండి మతాన్ని పూర్తిగా వేరు చేయడం, సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష ఏజెంట్లుగా పనిచేస్తున్న మిషనరీలను బహిష్కరించడం, వారి ఆస్తులను జప్తు చేయడం;

6. న్యాయమూర్తుల, అధికారుల ఎన్నిక, మెజారిటీ ఓటర్ల డిమాండ్లపై ఎప్పుడైనా వారిని (రీకాల్ చేయడం) తొలగించడం.

## బి. కార్మికుల ప్రత్యేక డిమాండ్లు

కార్మిక వర్గాన్ని విస్తృతంగా సంఘటితం చేయడానికి, కార్మికుల దైనందిన ప్రయోజనాలను పరిరక్షించడానికి, మన దేశంలో శ్రమిస్తున్న ప్రజానీకం యొక్క సాధారణ విప్లవాత్మక పోరాటాన్ని కొనసాగించడానికి, ఒక విప్లవాత్మక ట్రేడ్ యూనియన్ ఉద్యమ సృష్టికి ప్రతి ప్రయత్నం చేయడంపైన వర్గ చైతన్యం కలిగిన కార్మికులందరూ తమ దృష్టి కేంద్రీకరించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఫ్యాక్టరీ కమిటీల ఆధారంగా సామూహిక ట్రేడ్-యూనియన్ ఉద్యమాన్ని కార్మికులచే నేరుగా ఎన్నుకోబడిన నాయకత్వం, అధునాతన విప్లవ కార్మికులతో కూడిన నాయకత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం తప్పనిసరి అని భారత కమ్యూనిస్టు పార్టీ భావించింది. కార్మిక సంఘాలు క్రమబద్ధంగా పనిచేసే ప్రజా సంఘాలుగా మారాలి, వర్గ పోరాట స్ఫూర్తితో పని చేయాలి, జోషి, చమన్‌లాల్, గిరి మొదలైన బ్రిటీష్ పెట్టుబడిదారీ బహిరంగ ఏజెంట్ల నుండి బోస్, రుయికర్, గిన్‌వాలా వంటి బూటకపు 'వామపక్ష' జాతీయ సంస్కరణవాదుల వరకు అన్ని రంగుల సంస్కరణవాదులనూ, విప్లవాత్మక ట్రేడ్ యూనియన్ ఉద్యమానికి వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం కోసం ఒక ప్రగతినిరోధక

కూటమిని ఏర్పరచిన భారతీయ బూర్జువా ఏజెంట్లనూ, బహిష్కరించడానికి, ఒంటరిగా చేయడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. అదే సమయంలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌ను వర్గ ప్రాతిపదికన కార్మిక ఉద్యమ అఖిల భారత పోరాట కేంద్రంగా మార్చడానికి భారత కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుంది.

I అన్ని కర్మాగారాలు, రైల్వేలు, రేవులు మొదలైన వాటిలో ఫ్యాక్టరీ కమిటీలను నిర్వహించడానికి తన మద్దతుదారులందరికీ, వర్గ స్పృహతో ఉన్న కార్మికులందరికీ భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది. యజమానులు లేదా బ్రిటీష్ అధికారులు బలి పశువులను చేసిన కారణంగా ఫ్యాక్టరీ కమిటీలు సెమీ లీగల్‌గా పనిచేయవలసి వచ్చిన సందర్భాల్లో, సమ్మె పోరాటాలలో ప్రధాన డిమాండ్లలో ఒకటిగా ఫ్యాక్టరీ కమిటీలను గుర్తించాలనే డిమాండ్‌ను భారత కమ్యూనిస్టు పార్టీ ముందుకు తెచ్చింది. కార్మికుల సమ్మెలను, ప్రదర్శనలను రక్షించడానికి, సాధారణ విప్లవాత్మక పోరాటంలో పాల్గొనడానికి కార్మికుల రక్షణ దళాల దేశవ్యాప్త సంస్థను నిర్మించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

II రాజ్యం, యజమానుల ఖర్చుతో క్రమబద్ధమైన ఉపశమనం కోసం నిరుద్యోగుల ఉద్యమాన్ని, పోరాటాన్ని నిర్వహించడానికి పార్టీకి సహాయం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ వర్గ స్పృహతో కూడిన కార్మికులందరికీ పిలుపునిచ్చింది. నిరుద్యోగుల పాక్షిక డిమాండ్ల కోసం అనగా కనీస జీవన వ్యయంతో నెలవారీ నిరుద్యోగ భృతి కోసం , అద్దె/ కౌలు చెల్లించడానికి నిరాకరించడంకోసం, ఇంధనం, ఆహార పదార్థాలు మొదలైనవాటి ఉచిత సరఫరా మునిసిపల్ అధికారుల ద్వారా చేయాలని డిమాండు చేయడం కోసం, నిరుద్యోగ సంఘాలు దేశవ్యాప్తంగా ప్రదర్శనలకు, పరిశ్రమలోని కార్మికులతో ఉమ్మడి పోరాటాలకు అది పిలుపునిచ్చింది.

III.తోట, వ్యవసాయ కార్మికుల అర్ధ-బానిస పరిస్థితులను గమనిస్తూ, తోటల, వ్యవసాయ కార్మికుల ట్రేడ్ యూనియన్‌ల సంస్థలో పాల్గొని సహాయం చేయాలని కమ్యూనిస్టు పార్టీ వర్గ స్పృహ కలిగిన కార్మికులకు పిలుపునిచ్చింది. మన ప్రధాన లక్ష్యాలలో ఒకటైన, బానిసత్వ వ్యవస్థలను అన్నిటినీ పూర్తిగా రద్దు చేయడం కోసం, నిర్బంధ, కాంట్రాక్టు కార్మికుల వ్యవస్థ రద్దుకోసం, హక్కులను హరించటం, వ్యవసాయ కార్మికుల తీవ్ర దోపిడీకి సంబంధించిన అన్ని వ్యవస్థలను పూర్తిగా రద్దు

చేయడం కోసం చేసే పోరాటం, శ్రామికవర్గం నాయకత్వంలో సామ్రాజ్యవాద, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి విస్తారమైన రైతాంగాన్ని సమీకరించే లక్ష్యంతో సన్నిహితంగా ముడిపడి ఉంది.

IV. భౌతిక, నైతిక పతనం నుండి శ్రామిక వర్గాన్ని రక్షించే లక్ష్యంతోనూ, విముక్తి కోసమూ పోరాడే సామర్థ్యాన్ని పెంపొందించడానికి, భారత కమ్యూనిస్టు పార్టీ ఇలా పోరాడుతుంది:

1. పెద్దలకు 8 గంటలు, 16 నుండి 20 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులకు 4 గంటల పని దినం పరిమితి, బొగ్గు తవ్వకంతో సహా అన్ని హానికరమైన పరిశ్రమలలో 6 గంటల పనిదినాన్ని ప్రవేశపెట్టడం వీటిలో పని చేసే కార్మికులకు పాలు, వెన్న ఉచితంగా సరఫరా చేయడం;

2. ట్రేడ్ యూనియన్లకు , ప్రదర్శనలుకు , పికెటింగ్లకు, సమ్మెలకు పూర్తి స్వేచ్ఛ;

3. పురుషులు, మహిళలు మరియు యువతకు సమాన పనికి సమాన వేతనం;

4. నిర్బంధ కాంట్రాక్టు కార్మిక వ్యవస్థను, కార్మికుల చట్టబద్ధ బానిసత్వ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయడం;

5. పూర్తి వేతనంతో తప్పనిసరి వారపు విశ్రాంతి కాలం, పెద్దలకు 4 వారాల, యువకులకు 6 వారాల చెల్లింపు వార్షిక సెలవు;

6. నిరుద్యోగం, అనారోగ్యం, ప్రమాదాలు, పారిశ్రామిక వ్యాధులు, వృద్ధాప్యం, పని సామర్థ్యం కోల్పోవడం, అనాధులకు, వికలాంగులకు పరిహారం కోసం ప్రభుత్వ భీమా;

7. నెలకు 50 రూపాయల ప్రభుత్వ కనీస వేతనం ఏర్పాటు, కాంట్రాక్ట్ వ్యవస్థను నిషేధించడం, వారం వారీ వేతనాల చెల్లింపు చట్టం ద్వారా ఏర్పాటు చేయడం;

8. ఏదైనా కారణం లేదా ప్రయోజనం కోసం వేతనాల నుండి తగ్గింపులను నిషేధించడం (జరిమానాలు, పని బాగా చేయక పోవడం మొదలైనవి);

9. ఫ్యాక్టరీ తనిఖీని సరిగ్గా నిర్వహించడాన్ని ప్రవేశపెట్టడం, కిరాయి కార్మికులను నియమించే అన్ని కర్మాగారాల్లో కార్మికుల పరిస్థితులను పర్యవేక్షించడానికి కార్మికులచే ఎన్నుకోబడిన సభ్యులు;

10. జాబర్లు (ఉద్యోగుల సరఫరా దారులు), సారంగులు మొదలైన వారి ద్వారా కార్మికులను నియమించుకునే వ్యవస్థ రద్దు; కార్మిక సంఘాలచే నియంత్రించబడే, పర్యవేక్షించబడే కార్మిక ఎక్స్చేంజిల ద్వారా కార్మికుల ఉపాధి కల్పన, తొలగింపు జరుగుతుంది. కర్మాగారాల్లోని అన్ని కుల, భూస్వామ్య ఆచారాలు, నిబంధనలను రద్దు చేయడం.

ఇంకా, కార్మికుల స్థితిగతులను (ప్రభుత్వం లేదా యజమానుల ఖర్చుతో కొత్త ఇళ్లను, సరైన మరుగుదొడ్లు, పరిశుభ్రమైన భోజన గదులు మొదలైనవాటిని నిర్మించడం) మెరుగుపరచడానికి ఉద్దేశించిన ప్రతి డిమాండ్‌కు భారత కమ్యూనిస్టు పార్టీ మద్దతు ఇస్తుంది, పోరాడుతుంది.

మధ్యవర్తిత్వ సూత్రానికి, పెట్టుబడిదారీ మధ్యవర్తిత్వ న్యాయస్థానాల జోక్యానికి భారత కమ్యూనిస్టు పార్టీ ఖచ్చితంగా వ్యతిరేకం. దోపిడిదారుల నుండి ఏవైనా తీవ్రమైన రాయితీలు పొందాలంటే సమ్మెలు, సామూహిక విప్లవ కార్యకలాపాల ద్వారా దృఢమైన వర్గ పోరాటమే ఏకైక మార్గం అని అది ఖచ్చితంగా నొక్కి చెబుతుంది.

## C. రైతుల కోర్కెలు (రైతాంగ డిమాండ్లు)

I. స్థానిక సంస్థానాధిపతుల, భూస్వాముల, వడ్డీ వ్యాపారుల, బ్రిటీష్ ప్రభుత్వ భూములను, మరియు ఎస్టేట్‌లను, అడవులను, పచ్చిక బయళ్లను అన్నిటినీ నష్టపరిహారం లేకుండా జప్తు చేసి , రైతుల శ్రమించే ప్రజల ఉపయోగం కోసం రైతు కమిటీలకు బదిలీ చేయడం కోసం భారతదేశ కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. మధ్యయుగ భూస్వామ్య వ్యవస్థను పూర్తిగా తుడిచిపెట్టడానికి, మధ్య యుగాల చెత్త నుండి భూమి మొత్తాన్ని శుభ్రపరచడానికి భారతదేశ కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది.

II. అన్ని తోటలను వెంటనే జప్తు చేయాల, వాటిని తోటల కార్మికులచే ఎన్నుకోబడిన విప్లవాత్మక కమిటీలకు బదిలీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. ప్లాంటర్లు తమ కాంట్రాక్ట్ కార్మికులను కేటాయించే కేటాయింపులను(భూములను), సాగులో లేని భూమిని కూలీలకు, పేద రైతులకు వారి ఆస్తిగా అప్పగించాలి. అదే సమయంలో మొత్తం భారతీయ ప్రజల ప్రయోజనాల

కోసం పెద్ద ఎత్తున యాంత్రికంగా అమర్చిన తోటల, వర్క్‌షాప్‌ల జాతీయీకరణకు అనుకూలంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉంది.

III. మొత్తం నీటిపారుదల వ్యవస్థను తక్షణం జాతీయం చేయడం, రుణభారాన్ని, పన్నులన్నింటినీ పూర్తిగా రద్దు చేయడం, నీటిపారుదల పని నియంత్రణను, పర్యవేక్షణను శ్రామిక రైతాంగం ఎన్నుకున్న విప్లవాత్మక రైతు కమిటీలకు బదిలీ చేయడం కోసం భారతదేశ కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది.

IV. బ్రిటీష్ పాలనను అస్తవ్యస్తం చేయడానికి, దానికి వ్యతిరేకంగా విప్లవాత్మక ఒత్తిడిని కొనసాగించడానికి, అన్ని రకాల రాజకీయ ప్రదర్శనలు, పన్నులు, బకాయిలు చెల్లించడానికి లేదా ప్రభుత్వ, దాని ఏజెంట్ల ఆదేశాలను, నిర్ణయాలను అమలు చేయడానికి సామూహిక తిరస్కరణ లని రైతాంగానికి, వ్యవసాయ కార్మికవర్గానికి భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

V. కౌలు, నీటిపారుదల ఛార్జీలు, ఇతర వెలికితీతచార్జీలను చెల్లించడానికి నిరాకరించడం, భూస్వాములు, స్థానిక సంస్థానాధిపతుల, వారి ఏజెంట్ల కోసం ఏవైనా కార్మిక సేవలను (బేగార్) నిర్వహించడానికి నిరాకరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

VI. ప్రభుత్వానికి, భూస్వాములకు, వడ్డీ వ్యాపారులకు అప్పులు, బకాయిలు ఏ రూపంలోనైనా చెల్లించడానికి నిరాకరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

VII. రైతాంగంలో ప్రచారానికి ఆచరణాత్మకమైన (వాచ్‌వర్డ్‌గా) సంకేతంగా, రైతు ఉద్యమంలో మరింత రాజకీయ స్పృహను పెంపొందించే సాధనంగా, అన్ని విప్లవాలను సాధించడానికి పోరాటాన్ని కొనసాగించడానికి, బ్రిటీష్ సామ్రాజ్యవాదం, దాని భూస్వామ్య మిత్రుల కాడి కింద అణచివేత నుండి రైతాంగాన్ని విముక్తి చేసే ప్రయోజనాల కోసం ప్రజాస్వామిక మార్పులకు అవసరమైన విప్లవ రైతు కమిటీలను తక్షణమే నిర్వహించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

VIII. కమ్యూనిస్టు పార్టీ, అలాగే రైతు కమిటీలలో దాని ప్రాతినిధ్య బావుటా/ పతాకం కింద వ్యవసాయ కార్మికవర్గం, ముఖ్యంగా తోటల కార్మికులు, వ్యవసాయ శ్రామికవర్గ, ముఖ్యంగా తోటల

కార్మికుల స్వతంత్ర సంస్థను నిర్మించాలన , పట్టణాల శ్రామికవర్గంతో దాని అనుసంధానం చెయ్యాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

పైన పేర్కొన్న రాజకీయ, సామాజిక మార్పులను సంపూర్ణంగా, శాశ్వతంగా సాధించడం బ్రిటీష్ ఆధిపత్యాన్ని కూల దోయడం, కార్మిక-రైతాంగ ఫెడరల్ సోవియట్ రిపబ్లిక్ ఏర్పాటు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని భారత కమ్యూనిస్టు పార్టీ దృఢంగా విశ్వసిస్తోంది.

## D. (పరియాస్) పరాయీకరణకు గురైన/ వెలివేతకు గురైన/ అంటరాని వారి మరియు బానిసల విముక్తి

మన దేశంలో బ్రిటీష్ సామ్రాజ్యవాద పాలన ఫలితంగా ఇప్పటికీ లక్షలాది బానిసలు, అన్ని హక్కులను కోల్పోయిన సామాజికంగా బహిష్కరించబడిన అంటరాని కార్మికులు లక్షలాది మంది ఉనికిలో ఉన్నారు. బ్రిటీష్ పాలన, భూస్వామ్య వ్యవస్థ, ప్రగతినిరోధక కుల వ్యవస్థ, మతపరమైన మోసాలు, గతంలోని బానిస, కట్టు బానిస పరిస్థితులన్నీ భారతీయ ప్రజలను మట్టుబెట్టాయి, వారి విముక్తికి మార్గంలో ఆడ్డుగా నిలుస్తున్నాయి. భారతదేశంలో, ఇరవయ్యవ శతాబ్దంలో, తమ తోటి మనుషులందరితో కలవడం, సాధారణ బావుల నుండి త్రాగడం, సాధారణ పాఠశాలల్లో చదువుకోవడం, మొదలైన వాటికి హక్కు లేని అంటరానివారు ఇప్పటికీ ఉన్న పరిస్థితికి అవి దారితీశారు.

భారతీయ ప్రజలపైన ఉన్న ఈ అవమానకరమైన మచ్చను ఒక్కసారిగా ముగించే బదులు, గాంధీ, కాంగ్రెస్ నాయకులు కుల వ్యవస్థను కొనసాగించాలని పిలుపునిచ్చారు, సామాజికంగా బహిష్కరించబడిన అంటరాని వారి ఉనికికి ఇది ప్రాతిపదిక, సమర్థన.

కుల వ్యవస్థను దాని సంస్కరించబడిన, గాంధేయ [sic] రకంలో నిర్దాక్షిణ్యంగా నిర్మూలించడం, కేవలం వ్యవసాయ విప్లవం ద్వారా, బ్రిటీష్ పాలనను హింసాత్మకంగా పడగొట్టడం ద్వారా మాత్రమే కార్మిక వర్గాల, బానిసల పూర్తి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, చట్టపరమైన విముక్తికి దారి తీస్తుంది.

బ్రిటీష్ పాలనకు, భూస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలోని కార్మికులందరితో ఐక్య విప్లవ సంఘటనలో చేరాలని అంటరాని వారందరికీ భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది.

మన దేశంలోని శ్రమజీవులను విభజించి ఒకరిపై మరొకరిని రెచ్చగొట్టడానికి ప్రయత్నించే బ్రిటీష్, వారి ప్రగతినిరోధక ఏజెంట్ల కుయుక్తులకు లొంగి పోవద్దని అంటరాని వారందరికీ భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది.

బానిసత్వం, కుల వ్యవస్థ, అన్ని రూపాల (సామాజిక, సాంస్కృతిక మొదలైనవి) కుల అసమానతలను పూర్తిగా నిర్మూలించడం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. మన దేశంలోని అంటరాని శ్రామిక జనుల, కార్మికుల, అందరి సంపూర్ణ,పరిపూర్ణ సమానత్వం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది.

## E. పట్టణ ప్రజల, (మరియు) పెట్టీ బూర్జువాల ప్రయోజనాల కోసం పోరాటం

బ్రిటీష్ ఆధిపత్యానికి, భూస్వాములకి, సంస్థానాధిపతులకి, వడ్డీ వ్యాపారులకి వ్యతిరేకంగా విప్లవాత్మక పోరాటానికి మద్దతు ఇవ్వాలని పట్టణాలలో పని చేసే చిన్న ఉత్పత్తిదారులకు భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది.

పెట్టుబడిదారీ వర్గం, జాతీయ కాంగ్రెస్ సామ్రాజ్యవాదంతో రాజీ కోసం అన్వేషణలో కార్మికుల, రైతుల ప్రయోజనాలను మాత్రమే కాకుండా పట్టణంలోని పేటీ బూర్జువాల (హస్తకళాకారులు, వీధి వ్యాపారులు మొదలైన వారి) విస్తృత వర్గాల ప్రయోజనాలకు కూడా ద్రోహం చేస్తున్నాయి.

మొత్తం ప్రభుత్వ విధానాన్ని సమూలంగా మార్చడం, భారత సామాజిక క్రమంలో భూస్వామ్య, బానిసత్వ మనుగడను రద్దు చేయడం మాత్రమే, బ్రిటీష్ పాలనను పూర్తిగా రద్దు చేయడం, మన దేశ విముక్తిని పట్టాల పైకి ఎక్కించడానికి, దేశ ఆర్థిక జీవితాన్ని అభివృద్ధి చేయడం, పట్టణంలోని చిన్న బూర్జువాల, చేనేత కార్మికుల, పట్టణ పేదల విస్తృత వర్గాల జీవన ప్రమాణాలను సమూలంగా మెరుగుపరచటానికి, అవసరమైన పరిస్థితులను సృష్టిస్తుంది.

పట్టణాల్లోని పేద ప్రజలను బానిసలుగా మార్చిన వడ్డీ వ్యాపారాలను రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోంది. చేతివృత్తులవారు, వీధి వ్యాపారులు, ఉద్యోగులు, మొదలైనవారిని నాశనం చేస్తున్న అన్ని ప్రత్యక్ష, పరోక్ష పన్నులు, ఎక్సైజ్, ఇంకా ఇతర రకాల వేతన, చిన్న

ఆదాయాల పన్నుల రద్దు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. అటువంటి పన్నుల స్థానంలో పెట్టుబడిదారుల, బాండ్ హోల్డర్ల, బ్యాంకుల, వారసత్వ ఆస్తులపైన పై ప్రగతిశీల ఆదాయ-పన్ను కోసం గట్టిగా పట్టుబడుతుంది. కార్మికవర్గ ప్రయోజనాలకు ఉపయోగపడే, పట్టణ పేదల స్థితిగతులను మెరుగుపరచడానికి ఉద్దేశించిన అన్ని విప్లవాత్మక చర్యల కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది.

## F. శ్రామిక మహిళల విముక్తి

ఫ్యూడలిజం, ఆర్థిక, సాంస్కృతిక, చట్టపరమైన అసమానతల మనుగడల రెట్టింపు భారం కింద భారతదేశంలోని శ్రామిక మహిళలు  అర్ధ-బానిసత్వ స్థితిలో ఉన్నారు. శ్రామిక మహిళలకు తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునే హక్కు లేదు, చాలా జిల్లాల్లో తమ ఉనికిని పర్దాలో, ముసుగులో ఈడ్చవలసి  వస్తోంది, ప్రజా వ్యవహారాలలో పాల్గొనే హక్కు లేకుండా, స్వేచ్ఛగా, బహిరంగంగా తోటి పౌరులని వారిని కలుసుకునే, వీధులలో  వెళ్ళే, హక్కు కూడా లేదు.

అదే సమయంలో మహిళా కార్మికుల దోపిడి, చెమటలు కక్కించే క్రూరమైన పని పరిస్థితులు ఖచ్చితంగా వినబడవు. దేశంలోని సామాజిక వ్యవస్థ అంతటా భూస్వామ్య అవశేషాలు విస్తృతంగా మనుగడ సాగించడం, బ్రిటిష్ సామ్రాజ్యవాదం దానిని పూర్తిగా జాగ్రత్తగా సంరక్షించడం ఫలితంగా, భారతదేశంలోని స్త్రీల అర్ధ-బానిస పరిస్థితులు ఏర్పడ్డాయి.

ప్రస్తుత బూర్జువా జాతీయ మహిళా సంస్థ, జాతీయ కాంగ్రెస్ నాయకురాళ్లలో ఒకరైన సరోజినీ నాయుడు నేతృత్వంలోని 'ఆల్-ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్' మహిళల విముక్తి కోసం నిజమైన పోరాటం చేయడం లేదని, వాస్తవానికి బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి సహకరిస్తున్నదని గమనించిన  భారత కమ్యూనిస్టు పార్టీ,  భారత మహిళల బానిస పరిస్థితులకు దారితీసే సామాజిక క్రమాన్ని, సామాజిక వ్యవస్థను కూల దోయడం కోసం,  కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో శ్రమిస్తున్న ప్రజల ఉమ్మడి విప్లవ పోరాటంలో పాల్గొనాలని భారత శ్రామిక మహిళలకు పిలుపునిస్తోంది.

మహిళల పూర్తి సామాజిక, ఆర్థిక, చట్టపరమైన సమానత్వం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోంది. ఇది మహిళలకు రాత్రిపూట పనిని పూర్తిగా రద్దు చేయడం, మహిళలకు భూగర్భ

గనులలో (బొగ్గు గనులలో), ఆడవారికి హానికరమైన అన్ని శాఖలలో పనిని నిషేధించడం కోసం పోరాడుతుంది.

ప్రసవానికి రెండు నెలల ముందు, రెండు నెలల తర్వాత పూర్తి వేతనాలతో పనికి సెలవు ఇవ్వాలని, ఉచిత వైద్య సహాయంతో పాటు, మహిళలకు ఉపాధి కల్పించే అన్ని కర్మాగారాలు, వర్క్‌షాప్‌లలో, చిన్న పిల్లల, శిశువులు-రొమ్ములను (కవర్ చేయడానికి) కప్పటానికి సదుపాయాలతో, పిల్లలకు పాలు, ఆహారం అందించడం కోసం ప్రత్యేక అపార్ట్మెంట్ తో (క్రెచ్‌ల )శిశు సంరక్షణ సదుపాయాలు యజమానుల ఖర్చుతో ఏర్పాటు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. పసిపిల్లల తల్లుల పని దినాన్ని 6 గంటలకు తగ్గించాలి.

## G. సైనికుల కోర్కెలు (డిమాండ్లు)

I. మన దేశ విముక్తి కోసం జరుగుతున్న పోరాటంలో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా, సైనికులు, పోలీసుల మధ్య విప్లవ ప్రచారాన్ని వ్యాప్తి చేయాలని, దేశంలోని శ్రమిస్తున్న ప్రజలతో కలిసి వారి సాయుధ తిరుగుబాటు ఆవశ్యకతను వివరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

II. భారత సైనికులు, పోలీసులు సామాజికంగా ప్రధానంగా పేద రైతులలో ఉన్నారు, వారు పేదరికం, భూమి లేకపోవడం, ఆకలిబాధ కారణంగా  సైన్యంలో ఉపాధి పొందవలసి వచ్చింది. శ్రమిస్తున్న రైతులందరితో సమానంగా సైనికులకు భూమి కేటాయింపు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుంది. బ్రిటీష్, భూస్వామ్య ఆధిపత్యాన్ని విప్లవాత్మకంగా పడగొట్టడమే భూమిని సంపాదించడానికి, రుణభారాన్ని రద్దు చేయడానికి, పనిని పొందడానికి ఏకైక మార్గం అని సైనికులకు, మాజీ సైనికులకు వివరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన మద్దతుదారులకు పిలుపునిచ్చింది.

III. స్వాతంత్ర్యం, భూమి, కార్మిక-కర్షక సోవియట్ ప్రభుత్వం కోసం, ప్రజల సాధారణ సాయుధ తిరుగుబాటుకు మద్దతుగా సైనికులను ఒప్పించడం, సిద్ధం చేయడం సమూహాల లక్ష్యంగా, సైనికులలో విప్లవాత్మక సమూహాలను నిర్వహించడం ప్రారంభించాలని భారత కమ్యూనిస్టు పార్టీ దాని సంస్థలకు, వర్గ స్పృహతో పనిచేసే కార్మికులకు, విప్లవకారులకు

పిలుపునిచ్చింది.  సైనికులకు వారి దైనందిన జీవితాల నుండి (అధికారుల ఏకపక్ష చర్యలు, నిరసన ప్రదర్శనలు, కార్మికుల సమ్మెలు మొదలైనవాటిపైన కాల్పులకు ఆదేశాలివ్వడం, శ్వేతజాతీయులు  భారత సైనికుల పట్ల ప్రదర్శిస్తున్న తీవ్రమైన అసమానత-అధ్వాన్నమైన ఆహారం, బట్టలు, భత్యాలు, మొదలైనవి), భారత సైనికులు బ్రిటిష్ దొంగల చేతిలో గుడ్డి సాధనం మాత్రమేనని, వారు మన దేశంలోని శ్రమిస్తున్న ప్రజలపై జాతిపరమైన, సామాజిక అణచివేతను కొనసాగించడానికి ఉపయోగిస్తారని, ఖచ్చితమైన ఉదాహరణలను వివరించడం అవసరం.

IV. బ్రిటీష్ పాలన మోసపూరిత, దోపిడీ స్వభావానికి ఆచరణాత్మక రుజువు కలిగి ఉన్న మాజీ సైనికులను సంఘటితం చేయాలని, వారి మధ్య విప్లవాత్మక మాజీ సైనికుల సంస్థలను నిర్మించాలని, సాధ్యమైన చోట పోరాట దళాలను పార్టీ నాయకత్వంలో భవిష్యత్లో జరుగబోయే  జాతీయ తిరుగుబాటు, వ్యవసాయ విప్లవానికి సహాయంగా, మద్దతుగా సిద్ధం చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ తన మద్దతుదారులకు పిలుపునిచ్చింది..

V. అత్యంత సన్నిహిత స్నేహాన్ని నెలకొల్పడం కోసం, స్వాతంత్ర్యం కోసం, అన్ని రకాల  దోపిడీ నిర్మూలన కోసం జరిపే  పోరాటంలో కార్మికుల, రైతుల, సైనికుల ప్రయోజనాల సంఘీభావాన్ని వివరించే లక్ష్యంతో భారత సైనికులతో సోదరభావాన్ని పెంపొందించాలని వర్గ స్పృహతో ఉన్న కార్మికులకు  భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## H. యువత డిమాండ్లు

I.  కమ్యూనిస్ట్ పార్టీ బ్యానర్ చుట్టూ శ్రామికవర్గం, రైతులు, విప్లవ విద్యార్థి యువతల  విస్తృత ప్రజానీకాన్ని నిర్వహించడం దాని లక్ష్యంగా పెట్టుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ, హక్కులు పూర్తిగా లేకపోవడం, ప్రబలంగా ఉన్న తీవ్రవాదం కారణంగా చట్టవిరుద్ధమైన సంస్థగా ఉంది. ప్రత్యక్షంగా లేదా సహాయక, చట్టపరమైన, సెమీ లీగల్ మాస్ ఆర్గనైజేషన్లను (యువ విభాగాలలో కార్మిక సంఘాలు మొదలైనవి), సాధ్యమైనంత విస్తృతంగా నిర్వహించడమే లక్ష్యంగా (యంగ్ కమ్యూనిస్ట్ లీగ్ ఆఫ్ ఇండియాను) యువ లీగ్ ను స్థాపించమని విప్లవాత్మక కార్మికవర్గ యువతకు భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

II. పార్టీ సహాయకుడిగా భారత యువ కమ్యూనిస్టు లీగ్ కమ్యూనిజం బ్యానర్ క్రింద శ్రామిక యువతను సంఘటితం చేసే ప్రత్యేక కర్తవ్యాన్ని కలిగి ఉంది. ఆర్థిక, సాంస్కృతిక, క్రీడా రంగాలలో పోరాటాలు మొదలైన అన్ని రకాల పోరాటాలు, సామూహిక సంస్థలు అన్నీ రాజకీయ పోరాటాల ప్రయోజనాలకు అంటే సామ్రాజ్యవాద కాడిని పారద్రోలడం, కార్మికవర్గం, రైతాంగం అధికారం చేపట్టడం వంటి రాజకీయ పోరాటాల ప్రయోజనాలకు లోబడి ఉంచే రాజకీయ సంస్థగా భారతదేశ యువ కమ్యూనిస్టు లీగ్ ముందుకు రావాలి.

III. ప్రజా ప్రదర్శనలు, సమ్మెలు మొదలైనవాటిని రక్షించడానికి, భారతీయుల సాయుధ పోరాటానికి క్రమబద్ధమైన సన్నాహాలు చేయడానికి మిశ్రమ, ప్రత్యేక కార్మికుల, రైతుల, విద్యార్థుల దళాలతో కూడిన దేశవ్యాప్త సంస్థను స్థాపించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

IV. సైనికుల, పోలీసుల మధ్య రాజకీయ ప్రచారాన్ని వ్యాప్తి చేయడంలో సహాయపడాలని నిజాయితీగల విప్లవ యువకులకు భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిచ్చింది. గాంధీ అహింసా సిద్ధాంతానికి అనుగుణంగా సైన్యాన్ని విడిచిపెట్టి, తమను తమ బాధ్యతలు చేపట్టమని సైనికులకు 'వామపక్ష' జాతీయవాదులు పిలుపునివ్వడం పొరపాటు అని భారత కమ్యూనిస్టు పార్టీ భావిస్తోంది. నిజమైన విప్లవకారుల కర్తవ్యం ఏమిటంటే, సైన్యంలోనే ఉంటూ సైనికులను ఒప్పించడం, సమయం పక్వానికి వచ్చినప్పుడు, సాయుధ తిరుగుబాటు బావుటాను సిద్ధం చేయడం, పెంచడం, శ్రమించే ప్రజలతో భుజం కలిపి బ్రిటిష్ పాలనను పడగొట్టడం.

V. శారీరక, సాంస్కృతిక అధోకరణం నుండి శ్రమిస్తున్న యువతను రక్షించే లక్ష్యంతోనూ, శ్రమిస్తున్న ప్రజల జాతీయ, సామాజిక విముక్తి కోసం తన విప్లవాత్మక దాడిని అభివృద్ధి చేయడానికి, భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఈ క్రింది వాటి కోసం పోరాడుతుంది:

1. 16 నుండి 20 సంవత్సరాలలోపల యువకులకు పని దినం 4 గంటలకు పరిమితి. 16 ఏళ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవడం నిషేధం;

2. ప్రజల జాతీయ భాషలో 16 సంవత్సరాల వయస్సు వరకు సార్వత్రిక ఉచిత, నిర్బంధ విద్య. ప్రభుత్వ ఖర్చుతో పిల్లలకు ఉచిత బోర్డింగ్, దుస్తులు, పాఠ్యపుస్తకాల సరఫరా. ప్రభుత్వ, యజమానుల ఖర్చుతో యువతకు వృత్తి శిక్షణ పరిచయం;

3. యువతకు వారం వారీ, వార్షిక (6 వారాలు) వేతనంతో కూడిన సెలవు;

4. జీవన వ్యయానికి సమానమైన ధరలకు నిరుద్యోగ యువకులకు ప్రభుత్వ నిరుద్యోగ భృతి.

# ముగింపు

భారత కమ్యూనిస్టు పార్టీ, భారత విప్లవ డిమాండ్ల కార్యక్రమాన్ని ముందుకు తెస్తూ, పార్టీ విప్లవ పతాకం క్రింద సమీకరించి, విజయవంతంగా అధికారాన్ని సాధించడానికి, సోవియట్ రూపంలో కార్మికవర్గ-రైతాంగ ప్రజాస్వామిక నియంతృత్వ స్థాపన కోసం పోరాటాన్ని కొనసాగించాలని కార్మిక ప్రజానీకానికి పిలుపునిస్తోంది.

కార్మికవర్గ విప్లవ వివిధ దశల ద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థ ఆధిపత్యా తదుపరి దశను నివారించడం ద్వారా సోషలిస్టు మార్గాల్లో మన దేశం అభివృద్ధికి అవసరమైన పరిస్థితులను సృష్టించడానికి, భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా, విముక్తి కోసం విప్లవం ఎదుర్కొంటున్న సమస్యల విజయవంతమైన పరిష్కారం కోసం, అంతర్జాతీయ కార్మికవర్గం, మన దేశంలోని దోపిడీకి గురవుతున్న ప్రజానీక వర్గ పోరాటం సహాయంతో జరిపే పోరాటం ఒక అవకాశాన్ని తెరుస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రకటించింది.

ఈ పోరాటంలో భారత ప్రజలు ఒంటరిగా లేరు. ప్రపంచంలోని అన్ని దేశాల విప్లవ కార్మికుడిలో వారికి మిత్రుడు ఉన్నాడు. మొత్తం ప్రపంచంలోని కార్మికులు అంతర్జాతీయ సామ్రాజ్యవాదాన్ని కూల దోయాలని, మొత్తం పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థను నిర్మూలించాలని పోరాడుతున్నారు, ఇది(పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ) ఇప్పుడు చాలా తీవ్ర సంక్షోభంలోకి వెళుతోంది. భారతదేశంలో భూస్వామ్య, పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థల సంక్షోభం ప్రస్తుతం ప్రపంచ సంక్షోభంతో కలిసి ఉంది, ఇది వైరుధ్యాలన్నీ పదునెక్కడానికి, తోసుకుని వస్తున్న యుద్ధాలకు,విప్లవ పోరాటాల కొత్త తరంగానికి ఇది దారి తీస్తుంది.

పెరుగుతున్న సంక్షోభం, దృఢ నిశ్చయంగల ప్రతిఘటనను, ఎదురుదాడిని అంతర్జాతీయ కార్మికవర్గం, వలస ప్రజల వైపు నుండి పెంచుతోంది. అంతర్జాతీయ విప్లవం బలం పెరుగుతోంది. ప్రపంచంలోని దేశాలలో ఒకటైన సోవియట్ రష్యాలో, శ్రామికవర్గం చాలా కాలం క్రితం దోపిడీదారుల అధికారా కూలగొట్టింది, సమాజం సోషలిస్టు రాజ్యాన్ని విజయవంతంగా నిర్మిస్తోంది. సోవియట్ యూనియన్ కార్మికులు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి గట్టి రక్షణ కల్పించింది, కార్మిక,

రైతాంగ ప్రయోజనాల కోసం ప్రపంచాన్ని ఎలా పునర్నిర్మించాలో ఆచరణలో చూపిస్తున్నది . సోవియట్ యూనియన్ భారతదేశంలోని కార్మికులతో సహా వలసరాజ్యాల ప్రజలకు నమ్మకమైన మిత్రదేశం. భారతదేశంలోని శ్రమిస్తున్న ప్రజానీకానికి అన్ని దేశాల విప్లవ కార్మికుల, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న చైనా విప్లవ, మద్దతు లభిస్తోంది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ నేతృత్వంలోని గ్రేట్ బ్రిటన్ విప్లవ కార్మికులు భారతదేశంలోని శ్రమిస్తున్న ప్రజానీకానికి మద్దతు ఇస్తున్నారు, అయితే పాలక లేబర్ పార్టీ ఆఫ్ మెక్ డోనాల్డ్, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ ఆఫ్ మాక్ స్టన్ అండ్ బ్రాక్‌వే, బ్రిటిష్ సామ్రాజ్యవాద ఏజెంట్లు, భారతీయ ప్రజల మెడకు చుట్టుకొని ఉన్న బానిసత్వ, పేదరిక ఉచ్చును బిగించడానికి, నిర్వహించడానికి తమ శక్తి మేరకు ప్రతిదీ చేస్తారు. సామ్రాజ్యవాదులు, వారి సంస్కరణవాద ఏజెంట్లు ఎన్ని విధాలుగా పన్నాగాలు పన్నినప్పటికీ, ప్రపంచ కార్మికవర్గం, వలస ప్రజల విప్లవాత్మక ఫ్రంట్ ప్రతిరోజూ బలంగా, విస్తృతంగా పెరుగుతోంది.

కానీ భారత విప్లవ విజయాన్ని నిర్ధారించడానికి, మన దేశంలోని శ్రమిస్తున్న ప్రజానీకానికి నాయకుడు, ఆర్గనైజర్ అయిన శ్రామికవర్గ కమ్యూనిస్టు పార్టీ అవసరం. మన దేశ విముక్తి కోసం కేంద్రీకృత, క్రమశిక్షణతో కూడిన, ఐక్యమైన, సామూహిక, రహస్య కమ్యూనిస్టు పార్టీని నిర్మించడం చాలా కాలం నుండి ఆలస్యమై, నేటి విప్లవ ఉద్యమ ప్రధాన, ప్రాథమిక కర్తవ్యంగా ఉంది.

కమ్యూనిస్టు ఇంటర్నేషనల్‌లోని ఒక విభాగమైన సంఘటిత ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలో తాము ఒక భాగమని భారత కమ్యూనిస్టు పార్టీ గర్వంగా ప్రకటించింది. భారత విప్లవ చారిత్రాత్మక విధులను నిర్వహించడానికి పోరాడటానికి, ఇప్పుడు నిర్మించబడుతున్న కమ్యూనిస్టు పార్టీ శ్రేణులలో చేరాలని శ్రామిక వర్గానికి అంకితమైన అభివృద్ధి చెందిన కార్మికులు, విప్లవకారులందరికీ భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపునిస్తోంది. బ్రిటీష్ ఆధిపత్యం, తీవ్రవాద పరిస్థితుల్లో, కమ్యూనిస్టు పార్టీ తన సామూహిక పోరాటాలను అభివృద్ధి చేయడానికి, ప్రజాస్వామిక నియంతృత్వం కోసం పోరాడుతున్న ప్రజల మనస్సును గెలవడానికి అన్ని రకాల చట్టపరమైన, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను వర్తింపజేసి, ఉపయోగించుకుంటూ, కేవలం కార్మికవర్గ, రైతాంగ రహస్య పార్టీగా మాత్రమే అభివృద్ధి చెందుతుంది.. భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని పట్టణాలలోనూ, దేశవ్యాప్తంగా అన్ని కర్మాగారాలలోనూ, వర్క్‌షాప్‌లలోనూ తన పార్టీ సంస్థలను, సమూహాలను ఏర్పాటు చేస్తుంది.

భారత కమ్యూనిస్టు పార్టీ కార్మికవర్గాన్ని, రైతాంగం ప్రాథమిక ప్రజానీకాన్ని, భారత విప్లవ బావుటా క్రింద నిర్వహిస్తుంది. ఎన్ని కష్టాలు, త్యాగాలు, పాక్షిక పరాజయాలు ఎదురైనా, భారత విప్లవ ఉద్యమాన్ని అంతర్జాతీయ శ్రామికవర్గం నుంచి వేరు చేసేందుకు సామ్రాజ్యవాదులు, భారత బూర్జువాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా, కమ్యూనిస్టు పార్టీ శ్రామికుల పోరాటాన్ని సంపూర్ణంగా నడిపిస్తుంది. బ్రిటీష్ పాలన, భూస్వామ్య వ్యవస్థ, బానిసత్వ, వ్యవస్థను కూలగొట్టడం, ఆ తర్వాత ప్రపంచ శ్రామికవర్గంతో కలిసి, మన దేశంలోనూ, ప్రపంచ వ్యాప్తంగానూ సోషలిస్టు సమాజ వ్యవస్థ ఏర్పాటు కోసం పోరాటంలో ముందుకు సాగుతుంది.

భారత స్వాతంత్ర్యం వర్ధిల్లాలి!

శ్రమజీవుల నాయకుడైన కార్మికవర్గం వర్ధిల్లాలి!

కార్మిక -కర్షక సోవియట్ ప్రభుత్వం వర్ధిల్లాలి!

ప్రపంచ విప్లవం వర్ధిల్లాలి!

**-సమాప్తం-**

# MARXIST

Theoretical Quarterly of the Communist Party of India (Marxist)

XXXVI, 1

January-March 2020

Content

Editor's Note

Prabhat Patnaik

